# నుదుట తిలకం దిద్ది.. ఆశీర్వదించి

**బీఆర్ఎస్ అభ్యర్థి బీఎల్ఆర్ పాదయాత్రకు విశేష స్పందన.. హారతులు ఇచ్చి స్వాగతించిన మహిళలు.. 'ఉప్పల్'లో ఊపందుకున్న ప్రచారం**



గాంధీనగర్‌లో ఇంటింటి ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థి బీఎల్ఆర్‌కు హారతి ఇచ్చి ఆశీర్వదిస్తున్న మహిళలు

కాప్రా, అక్టోబర్ 30 : కాప్రా డివిజన్ గాంధీనగర్‌లో ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి సోమవారం సాయంత్రం ప్రారంభించిన పాదయాత్రకు స్థానికుల నుంచి విశేష స్పందన లభించింది. గృహిణిలు మంగళ హారతులతో బీఎల్ఆర్‌కు స్వాగతం పలికి, నుదుట తిలకం దిద్ది ఆశీర్వదించారు. ఇంటింటికీ తిరిగి మహిళలకు, పెద్దలకు నమస్కరిస్తూ రానున్న ఎన్నికల్లో తనను గెలిపించి ఆశీర్వదించాలని బీఎల్ఆర్ స్థానికులకు విజ్ఞప్తి చేశారు. ప్రధాన వీధుల్లో ఉన్న దుకాణాలు, వ్యాపారులను కలిసి ఎన్నికల్లో మద్దతు తెలుపాలని కోరగా,స్థానిక మార్వాడీ వ్యాపారులు సానుకూలంగా స్పందిస్తూ పూర్తి మద్దతు ప్రకటించారు. పాదయాత్రలో బీఎల్ఆర్‌పై పూల జల్లు కురిపిస్తూ, శాలువాలతో సత్కరిస్తూ, పాటలతో సందడి చేస్తూ ఊరేగించారు. ప్రతి ఇంటి వారు ఆయనకు మంగళ హారతి పట్టి వీర తిలకం దిద్ది ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీ సంక్షేమసంఘం అధ్యక్షుడు ఎన్.మహేశ్, బీఆర్ఎస్ మైనారిటీ నాయకుడు బద్రుద్దీన్, బైరి నవీన్‌గౌడ్, మహిళా నాయకురాలు సురేఖ, స్థానిక సంక్షేమసంఘం, యూత్ ప్రతినిధులు, మహిళా నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

***బండారిని భారీ మెజార్టీతో గెలిపించండి***

రామంతాపూర్, అక్టోబర్ 30 : ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఉప్పల్ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి ఓటర్లకు విజ్ఞపి చేశారు. సోమవారం రామంతాపూర్ డివిజన్‌లోని పాతరామంతాపూర్, రాంశంకర్‌నగర్, మధురానగర్, అరవింద్‌నగర్, కామాక్షిపురం, తదితర ప్రాంతాల్లో రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, పసుల ప్రభాకర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్‌రావు తో కలిసి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాల కరపత్రాలను ఇంటింటికి పంచుతూ ప్రచారం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గత తొమ్మిది సంవత్సరాలుగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ప్రభుత్వం చేపట్టిన పథకాలు ప్రతి ఇంటా చేరాయన్నారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని గెలిపించాలన్నారు. బండారి గెలుపు ద్వారా ఉప్పల్ నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

***చర్లపల్లి డివిజన్ నుంచి భారీ మెజార్టీ అందిస్తాం..***

చర్లపల్లి, అక్టోబర్ 30 : చర్లపల్లి డివిజన్‌లో చేపట్టిన ఎన్నికల ప్రచారానికి అన్ని వర్గాల నుంచి ఆదరణ లభిస్తుందని స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని గాంధీనగర్ తదితర ప్రాంతాల్లో కార్పొరేటర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చర్లపల్లి డివిజన్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థికి అత్యధిక మెజారిటీ అందించేందుకు ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ఎన్నికల సందర్భంగా సీఎం కేసీఆర్ రూపొందించిన ఎన్నికల మ్యానిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరిస్తున్నామన్నారు. డివిజన్‌లో బూత్‌కమిటీల వారీగా ప్రచారం నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగిళ్ల బాల్‌రెడ్డి, కనకరాజుగౌడ్, ప్రభుగౌడ్, కడియాల యాదగిరి, సానెం రాజుగౌడ్, మురళి, పాండు, వెంకట్‌రెడ్డి, నజీర్, పుష్పలత, అలీ, బాల్‌నర్సింహ, నవనీత, సత్తెమ్మ, లలిత, సోమయ్య, ముత్యాలు, రాధకృష్ణతో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

***ఉప్పల్‌లో గెలుపు ఖాయం..***

మల్లాపూర్, అక్టోబర్ 30 : ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఆయన డివిజన్ పరిధిలోని దుర్గానగర్, బాబానగర్ కాలనీల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు తెలియజేస్తూ అవగాహన కల్పించారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని కాలనీవాసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

***మీర్‌పేట్ డివిజన్‌లో..***

సీఎం కేసీఆర్ చేస్తున్నటువంటి అభివృద్ధి, సంక్షేమ పథకాలతో తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని మీర్‌పేట్ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్ అన్నారు. ఎన్నికల ప్రచాంలో భాగంగా సోమవారం ఆయన డివిజన్ పరిధిలోని డైమండ్ హిల్స్ కాలనీలో డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు వంజరి ప్రవీణ్ కరిపెలతో కలిసి పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి ఉప్పల్ నియోజకవర్గంలో అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు , స్థానికులు పాల్గొన్నారు.



ప్రచారంలో భాగంగా స్థానిక జ్యువెలర్స్ షాపులో బీఎల్ఆర్‌ను సత్కరిస్తున్న వ్యాపారులు



మల్లాపూర్, దుర్గానగర్‌లో కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి



మీర్‌పేట్ డివిజన్, డైమండ్ హిల్స్ కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ ప్రభుదాస్, శ్రీనివాస్‌రెడ్డి, వంజరి ప్రవీణ్ కరిపె, మహిళా నేతలు

## బీఆర్ఎస్‌లో చేరిక..



బీఆర్ఎస్ పార్టీలో చేరిన వివిధ కాలనీల మహిళలు, నేతలు

ఉప్పల్, అక్టోబర్ 30: నాచారంలోని శ్రీరామ్‌నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో సుమారు 300 మంది వివిధ పార్టీలకు చెందిన కాలనీవాసులు సోమవారం బీఆర్ఎస్‌పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ గ్రేటర్ నాయకులు సాయిజెన్ శేఖర్ హాజరై, వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..నాచారం డివిజన్ అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం తగిన చేయూతనందించిందన్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి, అభివృద్ధి చేపట్టడం జరిగిందన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ, ప్రజాసంక్షేమ పథకాలు తీసుకువచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు మేకల ముత్యంరెడ్డి, మేడల మల్లికార్జున్‌గౌడ్, కొరపాక అంజి, దాసరి కర్ణ, మంగోల్ శివ, టేకులపల్లి రామచందర్, మారయ్య, భూపాల్‌రెడ్డి, ఆశు, తుంగ తిరుపతి, మహ్మద్, యూసుఫ్, మల్లికార్జున్, కృష్ణగౌడ్, బాబు, విశ్వనాథ్‌గౌడ్, ఎండి.జమాల్, బుచ్చిరెడ్డి, గౌస్, సంపత్‌కుమార్, పరమేశ్, రాములు, పద్మ పాల్గొన్నారు.



ఉప్పల్ డివిజన్‌లో సోమవారం జరిగిన కార్యక్రమంలో బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి పూలబొకె అందిస్తున్న నాయకులు



నెక్లెస్‌రోడ్డులోని జలవిహార్‌లో సోమవారం జరిగిన బీఆర్ఎస్ మైనార్టీ సమావేశానికి ఉప్పల్ నియోజకవర్గం నుంచి పార్టీ నేతలు, కార్యకర్తలు తరలి వెళ్లారు. వెళ్లినవారిలో ఉప్పల్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు బద్రుద్దీన్, ఉన్నారు.

## ఓటింగ్ శాతం పెరిగేలా అవగాహన కలిపించాలి

కాప్రా, అక్టోబర్ 30 : అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఇంటింటికీ తిరిగి అవగాహన కలిపించేందుకు మహిళా సంఘాలు, రిసోర్స్‌పర్సన్‌లు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కాప్రా డీసీపి.ముకుందరెడ్డి సూచించారు. సోమవారం కాప్రాసర్కిల్ కార్యాలయంలో సర్కిల్ పరిధిలోని రిసోర్స్ పర్సన్స్‌తో సమావేశం నిర్వహించి మాట్లాడారు.


**PUBLIC NOTICE**

The general public is hereby informed that Mr. R. Arun Kumar S/o. Mr. R. Deva Dass is proposing to mortgage the below mentioned property in favor of my client M/s. Yes Bank Ltd. having its office at Begumpet, Hyderabad in order to avail a loan facility. That the said mortgager has represented that, one of the original link documents pertaining to the property bearing Registered sale deed No. 6945/1992, was misplaced by the previous owner Mrs. Jamalpur Lavanya W/o. Mr. Jamalpur Narsing Rao and not available for custody of the bank and the schedule property is not subject to any encumbrances, charges (or) mortgages etc. This notice is caused calling for any claims, objections whatsoever. In the event of any such claim/objection etc. they may contact the undersigned in the below mentioned address with all relevant documents within 7 days from the date of publication of this notice. In case, no objections are received, my client will proceed further and accept the mortgage. The claims thereafter if any shall not be entertained.

**Schedule of property**

All that the Plot No. 19, admeasuring 200.0 Sq. Yards or 167.0 Sq. Mtrs, in Sy. Nos. 47 & 15/Part, situated at Annojiguda Village, Pocharam Municipality, Ghaktesar Mandal, Medchal-Malkajgiri District and bounded by:- North: 20' wide road, South: Plot No. 22, East Plot No. 20, West: Plot No. 18

**Sd/- K. RAJA GOPAL REDDY**
& Associate Advocates.
Flat No. 105, Sai Swaroop Apartments,
Lane beside to Hotel Central Park,
Hyderaguda, Hyderabad-29
040-23210728, 9866313940




రామంతాపూర్ డివిజన్‌లో ఇంటింటా ప్రచారం చేస్తున్న ఉప్పల్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి రావులశ్రీధర్‌రెడ్డి , బీఆర్ఎస్ నాయకులు



చర్లపల్లి డివిజన్, గాంధీనగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి , నాయకులు